మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# దశాబ్ది ఉత్సవం..

- నేడు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ఊరూరా వాడా జెండాపండుగ..
- జూన్ 22 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- తొమ్మిదేండ్ల అభివృద్ధిపై ప్రజల్లోకి..
- ఉత్సవాలపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష
- విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రణాళిక





అభివృద్ధి ఫోటో

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ సంబురాలును దిగ్విజయంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకున్నది. జూన్2 శుక్రవారం రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలో నేటి నుంచి జూన్22 వరకు రోజు వారీ కార్యక్రమాల వారీగా వివిధ రంగాలు, అంశాలు, విభాగాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలిపేలా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులుతో సమీక్షలు నిర్వహించి పలు సూచనలు సలహాలు అందించారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

**తెలంగాణ దశాబ్ది ఉత్సవాల షెడ్యూల్:** జూన్ 2న (శుక్రవారం) రాష్ట్ర అవతరణ దినోత్సవంతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతాయని, రాష్ట్రఎక్సైజ్‌శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం పతాకావిష్కరణ చేస్తారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో జిల్లాలో సాధించిన అభివృద్ధిపై మంత్రి ప్రసంగిస్తారు. జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా అన్ని రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. జాతీయ గీతాలాపన, రైతు వేదికలను అలంకరించడం క్లస్టర్ వారిగా ప్రజా ప్రతినిధులను, రైతులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది. జూన్ 4న సురక్ష దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ద్వారా కార్యక్రమాలను చేపడతారు. జూన్ 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఆరోజున జిల్లా కేంద్రంతో పాటు, నియోజకవర్గంలో వెయ్యి మందితో సమావేశంలో నిర్వహిస్తారు. విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మక మార్పులతో సహా ప్రజలకు తెలియజేస్తారు. జూన్ 6న పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా పరిశ్రమలశాఖ టిఎస్ఐఐసి ఆధ్వర్యంలో ఐటి కారిడార్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 7న సాగునీటి దినోత్సవం సందర్భంగా సాగునీటి రంగంలో సాధించిన ప్రగతిని వివరిస్తారు. జూన్ 8న ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలు, నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్ద చెరువు వద్ద సాయంత్రం 5 గం.లకు గ్రామం నుంచి డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారులతో ఊరేగింపుగా బయలుదేరి కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 9న అన్ని సంక్షేమ శాఖల ద్వారా సంక్షేమ సంబరాలను తెలంగాణ సంక్షేమ సంబరాల పేరిట నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జూన్ 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవం నిర్వహించాలని, ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటైన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు తదితర వివరాలతో ప్రజలకు తెలిసే విధంగా కరపత్రాల ముద్రణ, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో కవి సమ్మేళనం నిర్వహించాలని అన్నారు. జూన్ 12న దశాబ్ది ఉత్సవాల సంద్భంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఉదయం 6 గం.లకు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు యువజన, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ, పోలీస్‌శాఖ చర్యలు తీసుకోవాలని చెప్పారు. జూన్ 13న తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహించాలని, మహిళల కోసం చేస్తున్న కార్యక్రమాలతో పాటు, మహిళలు, బీడీ కార్మికులు, పింఛన్లు, కళ్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి వంటి వాటిని వివరించాలని తెలిపారు. జూన్14న తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం నిర్వహించాలని, వైద్య రంగంలో ప్రగతి వివరించాలని ఇందుకు ఒక కరపత్రాన్ని ముద్రించి అందరికి తెలియజేయాలని అన్నారు. జూన్ 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీలో జాతీయ జెండా ఎగురవేసి పల్లెప్రగతి ద్వారా సాధించిన కార్యక్రమాలు వివరించాలని చెప్పారు. జూన్ 16న తెలంగాణ పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని మున్సిపాలిటీలలో నిర్వహించాని, అదేవిధంగా మున్సిపాలిటీలలో జరిగిన అభివృద్ధిని ఆయా మున్సిపల్ ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జూన్ 17న తెలంగాణ గిరిజన ఉత్సవాన్ని నిర్వహించాలని గిరిజనుల కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి తెలియజేయాలని అన్నారు. జూన్ 18న తెలంగాణ మంచినీళ్ల పండగ నిర్వహించాలని, ఆరోజు విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు వివిధ వర్గాలతో మిషన్ భగీరథ, ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను సందర్శించే ఏర్పాటు చేయాలన్నారు. జూన్ 19న తెలంగాణ హరితోత్సవం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా ఆదేశించారు. జూన్ 20న తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా అన్ని విద్యాసంస్థల్లో పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాయం వరకు పతాక ఆవిష్కరణ, పాఠశాల అసెంబ్లీలో విద్యారంగంలో సాధించిన విజయాలను తెలియజేయడంతో పాటు, మన ఊరు మన బడి కింద పాఠశాలల ప్రారంభం, పిల్లలకు వివిధ రకాల పోటీల నిర్వహణ వంటివి చేపట్టాలన్నారు. జూన్ 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించాలని, దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఇతర ప్రార్థన మందిరాలను అలంకరించడమే కాక, ప్రత్యేక ప్రార్థనలు, భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ 22న అమరల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆరోజు ఉదయం 11 గం.లకు ఊరూరా గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించి అమలరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించాలని చెప్పారు. ఇదే విధంగా అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లు, అన్నింటిలో జిల్లా కేంద్రంలో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిముషాలు మౌనం పాటించాలన్నారు.

## సమన్వయంతో సక్సెస్ చేయాలి..




వార్డు మెంబర్, కౌన్సిలర్ నుంచి జెడ్పీ చైర్మన్ వరకు, క్షేత్ర స్థాయి అధికారి నుంచి కలెక్టర్ వరకు అన్ని స్థాయిల వారు సమన్వయంతో ముందుకుసాగి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకురావాలి. తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, అన్ని రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఇప్పటికే నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, కలెక్టర్లు అన్ని స్థాయిల అధికారులతో సమీక్ష నిర్వహించాం. తొమ్మిదేండ్లలో ఎంతో ప్రగతి సాధించాం. వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ, విద్యుత్, విద్యా, తాగునీరు, సాగునీరు సంక్షేమం ఇలా అన్ని రంగాల్లోనూ దేశస్థాయిలో ప్రశంసలు అవార్డులు అందుకున్నాం. అవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

- డా.వీ.శ్రీనివాస్‌గౌడ్, ఎక్సైజ్,పర్యాటక,క్రీడా శాఖ మంత్రి

### రైతు దినోత్సవ వేడుకలు..

# ఘనంగా నిర్వహించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి


వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, జూన్ 01 ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో రైతు దినోత్సవాన్ని రైతు వేదికలలో ఘనంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ, అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశం హాలు నుండి నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల అధికారులతో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవాల గురించి మాట్లాడారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల మూడవ తేదీన రైతు వేదికల దగ్గర రైతు దినోత్సవం జరగనున్నందున రైతు వేదికలను శుభ్రంగా ఉంచి లైటింగ్ ఏర్పాటు చేయాలని, రైతు వేదిక ఆవరణ దశాబ్ది ఉత్సవాల లోగో ముగ్గువేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతిగ్రామం నుండి రైతులకు ముందస్తుగా సమాచారం చేరవేయాలని ఇందుకు తగిన కరపత్రాలను పంపిణీ చేయాలన్నారు. రైతుల ఎద్దుల బళ్లు, ట్రాక్టర్లపై ర్యాలీతో రైతు వేదికలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతువేదికలో ఉత్సవ సభలో రైతులకు గత తొమ్మిది సంవత్సరాల వ్యవసాయ శాఖ సాధించిన ప్రగతిని వివరించాలన్నారు. అలాగే రైతు భీమా, రైతుబంధు 24 గంటల విద్యుత్ తదితర పథకాలపై రైతులతో మాట్లాడించాలన్నారు. ఉత్తమ రైతులకు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, పంచాయతీకార్యదర్శులు నిర్వహించుకోవాలని తెలిపారు. రైతు వేదికల ఏర్పాట్లను ఒకరోజు ముందుగానే అన్నిసరిచూసుకోవాలని తోరణాలు, అలంకరణలు, లైటింగ్ ఉండాలన్నారు. రైతులు వరికి బదులుఆరుతడిపంటలైన కంది, ప్రత్తి, ఆయిల్‌పామ్ లాంటి పంటలు సాగుచేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. వెయ్యిమంది రైతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని వారికి నాణ్యమైన భోజన వసతి కల్పించాలన్నారు. ఈరోజే అన్ని గ్రామాలలోని రైతువేదికలను పర్యవేక్షించి 3వ తేదీన జరిగే రైతు దినోత్సవాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, డీఎఈ గోవింద నాయక్, ఇరిగేషన్ రహీముద్దీన్, శ్రీనివాసులు, కార్యాలయ అధికారి మదన్‌మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### భూ వివాదంలో

## భార్యభర్తలు ఆత్మహత్యయత్నం

- మా ఆత్మహత్య ప్రయత్నానికి కారుణం ఆ ఆరుగురే...
- ధరణి పోర్టల్‌లో పేరు లేకుండా చేశారు


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కురుమూర్తి

**అచ్చంపేట, జూన్ 01 ప్రభాతవార్త:** భూ వివాదంలో భార్యభర్తలు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన లింగాల మండలం సురాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... సూరాపూర్ గ్రామానికి చెందిన కురుమూర్తి, అతని భార్య శివలీల గత నెల 29న తమ వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని, గమనించిన పరిసర వ్యవసాయ పొలాల రైతులు కుటుంబ సభ్యులకు సమాచారమివ్వడంతో హుటాహుటిన అచ్చంపేట ప్రభు త్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య కోసం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు కురుమూర్తి తన సెల్ఫీ వీడియోలో తమకు సంబంధించిన 15 ఎకరాల భూమిని ధరణి పోర్టల్‌లో లేకుండా చేశారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో పేర్లు లేకుండా చేసిన వారు చటారీ చంద్రయ్య, చటారీ నిరంజీ, చంద్రు, శివలీల, లక్ష్మి, రేణుకలు ఆరుగురు భూ విషయంలో అనేక ఇబ్బందులకు గురి చేశారని సెల్ఫీ వీడియోలో బోరున విలపిస్తూ వాపోయారు. మా చావుకుకారణం ఆ ఆరుగురేనని, ఆరుగురు కలిసి మా భూమిని లాక్కొని కోర్టులో కేసు వేసి నానా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు నా కుమార్తె పెళ్లి కాకుండా చేశారనే మన స్థాపంతో ఆత్మహత్య యత్నానికి పాల్ప డ్డామని, మా ఆత్మహత్య యత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు.


వ్యవసాయ పొలంలో అపస్మారక స్థితిలో ఉన్న భార్యభర్తలు(ఫైల్)

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- పాలిటెక్నిక్ కళాశాలలో ఐ లవ్ వనపర్తి సింబల్‌ను ఏర్పాటు చేయాలి
- వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులకు ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఐ లవ్ వనపర్తి సింబల్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జూన్ 7వ తేదీన నిర్వహించనున్న సాగునీటి దినోత్సవం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రైతు వేదిక దినోత్సవం సందర్భంగా జూన్ 3వ తేదీన నిర్వహించనున్న రైతు వేదిక, నాగవరం వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఏర్పాట్ల పట్ల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్ఈ, ఈఈ నీటిపారుదల శాఖ ఏవో రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సాలు దొర ఇక మీ పాలన

- ప్రశ్నించే గొంతుకలపై లాఠీ ప్రదర్శనలా..?
- నియంతృత్వ పాలనకు చరమగీతం
- పోడు భూములకు పట్టాలివ్వాలి
- రాష్ట్రాన్ని దోచుకుంటున్న కల్వకుంట్ల కుటుంబం
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క


సమావేశంలో మాట్లాడుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**అచ్చంపేట, జూన్ 01 ప్రభాతవార్త:** విద్యార్థి దశలోనే రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానాలు చేసుకొనిరాష్ట్రాన్ని సాధిస్తే..గద్దెనెక్కిన కల్వకుంట్ల కుటుంబం రాష్ట్ర సాధనలో నిధులు, నియామకాల పేరుతో విద్యార్థులు, యువకులను రెచ్చగొట్టి ప్రాణాలను బలిగొని గద్దెనెక్కిన తర్వాత హామీలను నేరవేర్చకపోవడంతో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని ప్రశ్నిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ పోలీసుల లాఠీలకు పనిచెబుతూ ప్రశ్నించే గొంతుకులను చిదిమేస్తున్నారని, ఇలాంటి పాలన మాకు వద్దు దొర, స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో హక్కులను సాధించుకునే విధంగా పాలన కావాలని, చాలు దొర మీ పాలన అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం అవుసలికుంట ఏర్పాటులో చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడితే అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ నేతలు కల్వకుంట్ల కుటుంబం వారి స్వంత ధనార్జన కోసమే పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, ఎదురించిన, ప్రశ్నించిన ప్రజలపై విరుచుకు పడుతూనియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతంలో భూమినే నమ్ముకొని జీవిస్తున్న రైతులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలకు చెందాల్సిన తెలంగాణ సంపదను కేసీఆర్ కుటుంబం, ఎమ్మెల్యేలు దోపిడి చేసి దండుకుంటుంటే ప్రశిస్తున్న ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపించి రాచరిక పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛగా మాట్లాడి హక్కులను సాధించుకునే పరిస్థితి లేకుండా పోయిందని, భయాందోళనలతోబ్రతకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఎన్నికల సమయంలో దళితుల అభివృద్ధి కోసం 3 ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని, ఇంటికో ఒక కొలువు, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియంలో ఉచితంగా అందిస్తామని తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసి మోసం చేస్తుందని, నేటికి కూడా అమలులోకి రాకపోవడం విడ్డూరంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల జీతాలు ఇవ్వలేని స్థితికి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ తీసుకెళ్లి ప్రభుత్వ భూములను విక్రయించి ఉద్యోగులకు జీతాలు ఇవ్వాల్సిన దుస్థితి రాష్ట్రాన్ని దిగజార్చిన పాపం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. 60 ఏళ్లలో 69వేల కోట్ల అప్పు ఉంటే.. 10 సంవత్సరాల్లో ఒక ప్రాజెక్టు నిర్మాణం కూడా చేపట్టకుండా రూ.5లక్షల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో ప్రజలను ఉంచి రాష్ట్రాన్ని దోపిడి చేయడానికి మద్యం అమ్మకాలను రూ.36వేల కోట్లకు పెంచిన ఘనుడు సీఎం కేసీఆర్ అన్నారు. రైతుబంధు పేరిట రూ.5వేలు ఇచ్చి రైతులకు చెందాల్సిన రాయితీలు, ప్రోత్సహకాలు బంద్ చేసి రైతుల పొట్ట కొట్టిందన్నారు. పోలీసుల బలగం లేకుండా అదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు 900 కిలో మీటర్లు పాదయాత్ర చేశానని, సీఎం కేసీఆర్ ఒక్క రోజు పోలీసుల రక్షణ లేకుండా ప్రజలవద్దకు వచ్చేదమ్ము ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి, అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని దోపిడి చేశారు కాబట్టే పోలీసులు లేకుండా ప్రజల మధ్యకు వచ్చే దమ్ము లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో నలిగి పోతున్న తెలంగాణ ప్రజలు చాలు దొర ఇక మీ పాలన అంటూ... కేసీఆర్‌కు ఫాంహౌస్‌కు పంపుతామని ఆదిలాబాద్ అడవి బిడ్డలు, సింగరేణి కార్మికులు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, సబ్బండ ప్రజలు ఏకమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. మరో 4 నెలల తర్వాత సీఎం కేసీఆర్ చుట్టు పోలీసు భజన బ్యాచ్ ఉండదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు రూ.24లక్షల ఎకరాల భూమిని పంచితే వాటిని తిరిగి తీసుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి భూములను కాపాడుకోవాలని, కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రాగానే ధరణి వెబ్‌సైట్‌ను బంగాళఖాతంలో వేస్తామని, భూమిపై రైతులకు కోల్పోయిన హక్కులను తిరిగి కల్పిస్తామని, పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతూ రాష్ట్రంలో, అచ్చంపేటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, మాజీ ఎంపీ మల్లురవి తదితరులు ఉన్నారు.

# విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి

- న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత
- జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి
- అమరచింత పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

**అమరచింత, జూన్1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి గురువారం తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డ్సు, క్రైమ్ ఫైల్స్ తనిఖీ చేసి, తగు సూచనలు చేశారు. గత మూడు సంవత్సరాల కాలంలో నమోదైన అన్ని కేసులను పరిశీలించి, ఆత్మకూరు సీఐ, అమరచింత ఎస్ఐ లకు సూచనలు చేశారు. మండలంలో ఉన్న రౌడీలు, అనుమానితుల యొక్క షీట్స్ తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్ఐ శివ నాగేశ్వర్‌నాయుడు జిల్లా ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తు విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తు ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్యపరచాలని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి సమాచారమైన డయల్ 100 ద్వారా తెలపవచ్చునని సూచించారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల వీపీవోలు , పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ రత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు

**– సోనియాగాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం : డీసీసీ అధ్యక్షుడు జీఎంఆర్**

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** జూన్2 రాష్ట్ర అవతరణ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించాలని డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటాలకు అన్ని మండలాల్లో క్షీరాభిషేకం చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని టీపీసీసీ పిలుపుమేరకు విజ్ఞప్తి చేశారు. ఉదయం9గంటలలోపు జెండావిష్కరణచేయాలన్నారు. కార్యక్రమాల్లో ఆయామండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను విజయవంతం చేయండి

**వనపర్తి విద్యావిభాగం, జూన్1, ప్రభాతవార్త:** ఈనెల 3వ తేదీ నుండి 17వ తేదీ వరకు జయశంకర్ బడిబాట విజయవంతం చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాలల్లో చేర్పించడం, వారికి గుణాత్మక విద్యను అందించడం, ఐదు సంవత్సరాలు పైబడి ఉన్న పిల్లలను అంగన్వాడీల నుండి దగ్గర్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం, విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ఏర్పాటు చేయడం, ప్రాథమిక పాఠశాలలో ఉన్నప్రతి విద్యార్తిని ఉన్నత పాఠశాలలో చేర్పించడం ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించడం, ప్రైవేటు పాఠశాలల మాదిరిగా పోస్టర్లు బ్యానర్లు ముద్రించి వాటిని సమీప ప్రాంతాల్లో పొందుపరిచి వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామపెద్దలను విద్యా కమిటీలను ఉపయోగించుకోవాలని ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు చేసిన పాఠశాలకు సన్మాన కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించండి

**వనపర్తి విద్యా విభాగం, జూన్1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. పాఠశాలలను తరగతి గదులను శుభ్రపరిచి జాయతీ జెండా ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ అమరవీరుల త్యాగాలను మనం గుర్తు చేసుకోవడం ఎంతో అవసరం ఉందని ఆయన తెలిపారు.

## నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర, జూన్ 01 ప్రభాతవార్త:** దేవరకద్రకు శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వస్తున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. కార్యక్రమానికి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో హాజరు కావాలని బిఆర్ఎస్ నాయకులు ఎంపిపి రమాశ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాలరాజులు తెలిపారు.

## కలెక్టరేట్ సమీకృత భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 01 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. సింగారం గేటు సమీపాన 23 ఎకరాలలో నిర్మిస్తున్న నూతన నిర్మిస్తున్న కలెక్టరేట్ భవనాన్ని త్వరగా పనులను పూర్తి చేయాలని సంబంధత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలోఉంచుకుని కూలీలను పిలిచి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు, రాములు తదితరులు ఉన్నారు.

## నేడు జెండావిష్కరణను విజయవంతం చేయాలి

**ఉట్కూర్, జూన్ 01 ప్రభాతవార్త :** ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఉట్కూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని ప్రజా సంఘాల నాయకులు, అధికారులు అందరు పాల్గొని జెండా ఆవిష్కరణ విజయవంతం చేయాలని ఎంపిడిఓ కాలప్ప తెలిపారు.

## వివాహ వేడుకలలో మాజీ మంత్రి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**చిన్నంబావి, జూన్1, ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామానికి చెందిన పూజారి బాలస్వామి ఆహ్వానం మేరకు వారి కుమారుడు పూజారి జగన్ యాదవ్, లక్ష్మి వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మిపల్లి గ్రామంలో మేకల వెంకటస్వామి ఆహ్వానం మేరకు వారి కుమారుడు అశోక్ యాదవ్, అక్షితల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదే గ్రామానికి చెందిన రమేష్‌యాదవ్, రేణుకఆహ్వానం మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జూపల్లితో పాటుగా వంగ రాజశేఖర్ గౌడ్, మాజీజడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, పెద్దదగడ సర్పంచ్ సురేందర్ సింగ్, రజిని, వెంకటేష్, ప్రస్తుతమాజీ ప్రజాప్రతినిధులు, జూపల్లి అనుచరులు పాల్గొన్నారు.


## వివాహానికి హాజరైన అనిరుధ్‌రెడ్డి మాతృమూర్తి



**నవాబ్‌పేట, జూన్ 01 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండలంలో శుభకార్యానికి రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తల్లి, రంగారెడ్డిగూడ సర్పంచ్ శశికళ హాజరయ్యారు. గురువారం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ధ్వని నరేష్ చెల్లెలి పెళ్లికి ఆమె హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమెతో పాటు కొల్లూరు ఎంపిటిసి తులసి రామ్ నాయక్, మండల ఉపాధ్యక్షులు హమీద్ మహేక్, జడ్చర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, యన్మన్‌గండ్ల గ్రామ అధ్యక్షులు కోస్గి రాజు, అసెంబ్లీ యూత్ సెక్రెటరీ బంక అంజన్‌యాదవ్, పుట్టి తిరుపతయ్య, బాగ్యరి రాజు పాల్గొన్నారు.

## పీయూ విద్యార్థి ఐఐటీ ముంబైకి ఎంపిక

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వ విద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కెమెస్ట్రీ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి విస్లావత్ ప్రేమ్ ఐఐటీ ముంబైకి ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఐటీ జూమ్ పరీక్షల్లో అర్హత సాధించి ఐఐటీ ముంబైలో ఇంటగ్రేటెడ్ పీహెచ్‌డీకి సెలెక్ట్ అవడంఎంతో గర్వకారణమని విభాగాధిపతి డా. చంద్రకిరణ్ తెలియజేశారు. ఐఐటీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో సీటు సాధించినందుకు తల్లిదండ్రులతోపాటుకెమెస్ట్రీ విభాగంఅధ్యాపకులు డా. కే శ్రీధర్‌రెడ్డి, రామ్మోహన్, అయేషా హష్మి, రవికుమార్, సిద్ధరామయ్య, రామరాజు హర్షం వ్యక్తం చేశారు.



# దైవా కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం

**– నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 01, ప్రభాతవార్త:** దైవాధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహద పడుతాయని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామంలోని శ్రీరంగనాయకస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకుఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి గురువారం చక్రస్నాన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవా మార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ సంతోషాలు విరజిల్లుతాయన్నారు. ఆధ్యాత్మికచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు.



చక్రస్నాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, జూన్01 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బల్మూరి కృష్ణయ్యగౌడ్ ఇటీ వల అకాల మరణం చెందారు. మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పరామర్శించి కృష్ణయ్యగౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ పరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీ మనోహర చెన్నకేశవులు, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తాళ్ల సురేష్‌గౌడ్, యూత్ అధ్యక్షులు చెన్నగౌడ్, సీనియర్ నాయకులు ఎస్పీపరుశరాములు, తర్నికల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సీహెచ్. నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

# ఆశ వర్కర్లకు నష్టం కలిగించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

**- సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు**

**వనపర్తి వైద్య విభాగం, జూన్1, ప్రభాతవార్త:** ఆశ వర్కర్లకు నష్టం కలిగించే నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆశ వర్కర్ల జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు వైద్యం అందించే దిశగా ఆశా వర్కర్స్ ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు మందులు సకాలంలో అందిస్తున్నారని అన్నారు. ఆశాలు ప్రారంభం నుండి నేటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అన్ని ట్రైనింగ్‌లు పూర్తి చేశారని, రికార్డులు రాయడం, టెస్టులు చేయడం, ఆన్‌లైన్ పనులు చేయడంజరుగుతుందన్నారు. కరోనా మహమ్మారిని తరిమికొట్టే విధంగా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన ఆశాలు, ఇప్పుడు ప్రభుత్వం పరీక్ష పెట్టి వాటిలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఆశాలకు సర్టిఫికెట్ ఇస్తామని, లేకుంటే విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం చాలా దారుణం అన్నారు. ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలని, జూన్ 5న పీహెచ్‌సీ ల ముందు, జూన్ 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం ఏర్పడి సం.లు గడిచిన ఆశాలసమస్యలు మాత్రంపరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. నేటికి ఆశాలపై పని భారం మోపుతూ ఆశాలను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఉద్యోగ భద్రత లేదు అని, పీఆర్‌సీ లేదు అని, ప్రమాద భీమా సౌకర్యం కూడా లేదు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పెట్టే పరీక్షలను రద్దు చేయాలన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శ్యామల, అరుణ, రమాదేవి, శివమ్మ, చంద్రకళ, లక్ష్మి, కమల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

**● మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహగౌడ్**

**మక్తల్, జూన్ 01 ప్రభాతవార్త:** యువత మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని మాజీ మార్కెట్ కమిటి కమిటి చైర్మన్ పి. నరసింహగౌడ్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంసిఎల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభ, నైపుణ్యత ఎక్కువగా ఉంటాయన్నారు. నేడు అంతర్జాతీయ జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు ఒకనాటి గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని ఆయన క్రీడలతో పాటు చదువుపట్ల కూడా ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని సూచించారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలోఎంసిఎ ఆర్గనైజర్ డిజి నరసింహ, నిర్వాహకులు పికె నరసింహ, బండారి ఆనంద్, నాగేష్, మాజీ వార్డు సభ్యుడు సూర్యప్రకాష్, కావలి తాయప్ప, బిల్డర్ వన్నెకారి రాజుమేస్త్రీ, బాలప్ప పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

# ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇచ్చి తెలుగుజాతిని గౌరవించాలి

**అభిమానిగా ఎన్‌టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహించడం స్ఫూర్తిదాయకం : మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి**

**వనపర్తి టౌన్, జూన్1, ప్రభాతవార్త:** అభిమానిగా మెకానిక్ శ్రీను ఎన్‌టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహించడం స్ఫూర్తిదాయకం అని, ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇచ్చి తెలుగుజాతిని గౌరవించాలని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మెకానిక్ శ్రీనును అభినందించి సన్మానించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి సీనియర్ ఎన్‌టీఆర్ జయంతి నిర్వహించడం అభిమానులందరికీ స్ఫూర్తిదాయకం అనిఅన్నారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి, వెంకటయ్య యాదవ్, అచ్యుతారామారావు, నందిమల్ల అశోక్, రవి యాదవ్, సయ్యద్ జమీల్, దస్తగిరి, ఎండిగౌస్, నందిమల్ల రమేష్, వహీద్, ఆవుల శ్రీను, చిన్నయ్య యాదవ్, ఖాదర్, కొత్తకోట శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మెకానిక్ శ్రీను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు హరిజనవాడలో బుధవారం సాయంత్రం అనారోగ్యంతో సుంకసారి జ్యోతి(25) మరణించింది. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంతకముందు జ్యోతి పార్థీవదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సూచన మేరకు అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కావలి శ్రీశైలమ్మ నర్సింహులు, సుంకసారి రమేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టలమురళి, నాయకులు దోరెపల్లి రవీందర్, వంగూరు నర్సింహ, గుండు వెంకటేశ్, సందీప్‌గౌడ్, శంకరయ్య, శివ, శివప్రసాద్ పాల్గొన్నారు.

## అనిరుధ్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న అనిరుధ్‌రెడ్డి యువసేన సభ్యులు

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త:** జడ్చర్లలోని 22వ వార్డు హరిజనవాడలో అనారోగ్యంతో మృతిచెందిన సుంకసారి జ్యోతి (25) అంత్యక్రియలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు గురువారంఅనిరుధ్‌రెడ్డి యువసేన, కాంగ్రెస్ నాయకులు బాధితులకుటుంబాన్ని పరామర్శించారు. అనిరుధ్‌రెడ్డి సూచన మేరకుఅంత్యక్రియలనిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## కర్నాటక మంత్రిని కలిసిన ప్రదీప్‌కుమార్‌గౌడ్



**దేవరకద్ర, జూన్ 01 ప్రభాతవార్త:** కర్నాటక రాష్ట్ర సైన్స్, టెక్నాలజీ, నీటి పారుదల శాఖ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి బోసు రాజును గురువారం టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ కలిశారు. బోసురాజు మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బెంగుళూరులో ప్రదీప్ కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా ఆయ నను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఐక్యతను ఆశ్రయించిన మండల రైతులు



కాల్వ పనులను పరిశీలిస్తున్న ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి

**వెల్దండ, జూన్ 01ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలో కొనసాగుతున్న కేఎల్ఐ డీ-82 కాల్వ పనులను కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం, అసంపూర్తి పనులు నిలిచిపోయి నేటికి సాగునీరు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డిరాఘవేందర్‌రెడ్డిని రైతులు ఆశ్రయించారు. రాఘవేందర్‌రెడ్డి సూచన మేరకు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి రైతులతోకలిసి కాల్వ వెంట తిరిగి పరిశీలించారు. రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకున్న విలువైనభూములు కోల్పోయి సాగునీరువస్తుందని ఎదురు చూస్తున్నామని, అసంపూర్తి కాల్వ నిర్మాణ పనులతో కాల్వల వెడల్పు తగ్గించుట, కాల్వల వద్ద కల్వర్టు నిర్మాణం లేకపోవడంతో అవతలికి వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. రైతులు విన్నవించిన ప్రతి అంశాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలుఅందిస్తామన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బండోనిపల్లి వద్ద కల్వర్టు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే



బొడ్రాయి ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, జూన్ 01 ప్రభాతవార్త:** దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహద పడుతాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కుర్మిద్ద గ్రామంలో బొడ్రాయి పత్రిష్ట పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐసుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్‌నుశాలువాలతో ఘనంగా సన్మా నించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనుస రించి కుటుంబంలో, సమాజంలో సుఖ సంతోషాలు విరజిల్లుతాయని, అధ్యా త్మికతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు దైవ్య చింతన కలిగిఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రఘుపతిపేటలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ పర్యటన



గ్రామంలో పర్యటిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, జూన్01 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గురువారం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక బాలస్వామి, ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు రవి భీమయ్య, ప్రభాకర్, నిరంజన్, ఈశ్వరయ్య, మొహమ్మద్ పాషా, నారాయణ, చాపల రాముడు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మల్లేష్, రామకృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## విద్యుదాఘాతానికి ఆరు కాడెద్దులు మృతి



మృతి చెందిన కాడెద్దులను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూన్ 01 ప్రభాతవార్త:** రైతన్న తన కడుపులో పుట్టిన బిడ్డలతో పాటు తనకు వ్యవసాయ సాగుకు తోడ్పాటునందించి ప్రతి నిత్యం రైతన్నకు ఏ లోటు రాకుండా అన్నదాత సాగు చేసే పంట పొలాలను చదును చేస్తూ రైతు అభివృద్ధికి తోడ్పాటునందించే కాడెద్దులు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందడంతో ఆ రైతు కన్నీంటి పర్యవశమై బోరున విలపించిన సంఘటన గురువారం మాడ్గుల మండలం నల్ల చెరువు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మాడ్గుల మండలం నల్లచెరువు గ్రామానికి చెందిన పలువురు రైతులకు చెందిన 6 కాడెద్దులు తమ వ్యవసాయ పొలాల్లో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రైతులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. స్థానిక తహసీల్దార్, విద్యుత్ అధికారులతో మాట్లాడి బాధిత రైతులకు త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు. తక్షణ సహాయంగా రూ.10వేల ఆర్థిక సహయం చేశారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

**వనపర్తి ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని ఆర్‌జి గార్డెన్‌లో పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన మంగళి వెంకట్ రాములు కుమారుడు నవీన్ వివాహ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం చిట్యాల గ్రామంలో జరుగుతున్న మనిగిల్ల గ్రామానికి చెందిన హరిజను కురుమయ్య, మనిగిల్ల మాజీ సర్పంచు మద్దిలేటి అన్న కూతురు వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. సింగిరెడ్డి వాసంతి వెంట మనిగిల్ల ఉప సర్పంచ్ , బీఆర్ఎస్ జిల్లా యువజననాయకులు శ్రీనివాస్‌గౌడ్, మనిగిల్ల బీఆర్ఎస్ నాయకులు బాలరాజు ముదిరాజ్, సంగమేశ్వర్ గౌడ్, సుంచరమోని తిరుపతయ్య, వెంకటరాములు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, సింగం యాదయ్య, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

**మదనాపురం, జూన్1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సీడీపీ నిధులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడినడ సహకారంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అరుణ రమేష్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, కొత్తపల్లి ఉప సర్పంచ్ పద్మ భాస్కర్, వార్డు సభ్యులు రాజు, కురుమన్న, కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నెపల్లి మనోజ్ కుమార్, కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడుఅంజి (చిన్న)లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటన్న, సత్య నారాయణ రెడ్డి, హనుమంత్, అనిమోనిఆంజనేయులు, ఎత్తు మాసన్న, రాయుడు, మనోహర్, బలరాం, రాజు, మోష, మాసన్న గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

# అంకెలు కావవి.. అద్భుతమంటూ దోపిడీ!

- ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు...
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**అచ్చంపేట, జూన్ 01 ప్రభాతవార్త:** టీఎస్ ఐపాస్ ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తే వేల కోట్ల విలువైన మల్టినేషనల్ కంపెనీలకు కట్టబెట్టి పెట్టుబడులు తీసుకొని రావడానికి అమెరికా, సింగపూర్లకు మంత్రి కేటీఆర్ వెళ్లి హైదరాబాద్‌లో విలువైన భూములను చూసి అందులో ఉండే సాగు చేస్తున్న రైతులను బలవంతంగాఖాళీ చేయించి కంపెనీలకు కట్టబెడుతూ అంకెలు కావవి.. అద్భుతమంటూ దోపిడి చేస్తూ ఐ పాస్ జోస్ నినాదం పెట్టిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. పీపుల్స్ వార్ పాద యాత్రలో భాగంగా గురువారం అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం అవుసలి కుంటకు చేరుకున్న సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలుకుతూ మహిళలు భట్టి విక్రమార్క నుదిటన తిలకం దిద్ది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర అవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో తెలంగాణ ప్రజలు కనిపించడం లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దగా పడిన ప్రజలు నిరాశ, నిస్పృహాలతో ఉంటే దానిని కప్పిపుచ్చుకోవానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించినట్లు ప్రకటించి తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమవుతుందని, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర ప్రజలు ఏకమవుతున్నారనే విషయాన్ని మరువకూడదన్నారు. దశాబ్ది ఉత్సవాలు ఏం సాధించారని చేసుకోవాలని,ఇంటికో ఉద్యోగంఇవ్వనందుకా, నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వనందుకా, ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేయనందుకా, కృష్ణ, గోదావరి ప్రాజెక్టులను పూర్తి చేయనందుకా,రాష్ట్ర ప్రజలనుతాకట్టు పెట్టిరూ.5లక్షల కోట్లు అప్పులు చేసినందుకా,గత ప్రభుత్వాలు పంచిన 24లక్షల భూమిని తిరిగి లాక్కునందుకా, దేని కోసం ఉత్సవాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం దుర్మార్గమని ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని, దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకునే వారు సోనియాగాంధీ చిత్రపటం పెట్టుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో మెజార్టీ ఎంపీలు లేకున్న అందరిని ఒప్పించి ఏపీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసినప్పటికి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర, చెన్నకేశవ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణాలు చేపడుతామని చెప్పి నాలుగున్నర ఏళ్లు కావస్తున్న భూ సేకరణ చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంత్రి హరీష్‌రావు, చెన్నకేశవ, ఉమామహేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలకు జీవో వచ్చిందని, పనులు ప్రారంభమవుతాయని మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు అచ్చంపేటలో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ సర్వే నెం.83లో ఉన్న 1400 ఎకరాల భూమికి పట్టాలు ఇస్తామని సూచించి ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాజీ ఎంపీ మల్లురవి తదితరులు ఉన్నారు.



గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో భట్టి విక్రమార్క



భట్టి విక్రమార్కకు తిలకం దిద్దుతున్న మహిళలు



భట్టి విక్రమార్కకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

◆నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 01 ప్రభాతవార్త:** జూన్ 2 నుండి 22 వరకు 21 రోజులపాటు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లాలో 21 రోజులపాటు ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ప్రణాళికలను రూపొందించి, సంబంధిత శాఖల అధికారులతోపాటు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించి పకడ్బందీ, సాఫీగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాకిటి సునిత లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉదయం 8.30 గం.లకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉత్సవాలకు వస్తారని అనంతరం 8.40 గం.లకు అతిథికి స్వాగతం పలికి అమరవీరులకు వందన సమర్పణ చేస్తారని తెలిపారు. అనంతరం 9 గం.లకు ముఖ్య అతిథిచే పతాకావిష్కరణ నిర్వహిస్తారని అలాగే 9.5 గం.లకు సంప్రదాయ పోలీసు కవాతు 9.10 గం.లకు ముఖ్య అతిథి సందేశం కార్యక్రమ ముగింపు జరుగుతాయని తెలిపారు.

## ధ్వజస్తంభ బొడ్రాయి పున: ప్రతిష్టలో ఎమ్మెల్యే



బొడ్రాయి పున: ప్రతిష్ట వేడుకలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, జూన్01 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన, బొడ్రాయి పున: ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మంగారి ఆలయ నిర్మాణం కోసం రూ.3లక్షలు మంజూరు చేస్తూ భ్రమరాంబ, బ్రహ్మంగారి దేవాలయాల ప్రహరిగోడ ఏర్పాటుకు, కోనేరు నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రెడ్డి భవనానికి ఆర్థిక సహకారంగా ఉంటూ పలు సూచనలు అందించారు. గిరిజనులతో కలిసి ప్రజలతో మమేకమై నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్యులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఆర్యవైశ్య దివ్యసేవాధామం

◆ సేవా మార్గంలో ఆర్యవైశ్యులు ముందంజలో...
◆ మాజీ పార్లమెంట్ రాజ్యసభ్య సభ్యులు టి.జి.వెంకటేష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూన్ 01 ప్రభాతవార్త:** సమాజంలో కులమత బేద తారతమ్య లేకుండా పేద ప్రజలకు సేవలందించి వారి సమస్యలను పరిష్కరించేందుకు చేదోడు వాదోడుగా నిలుస్తూ ప్రతి విషయంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారనిమాజీ పార్లమెంట్‌రాజ్యసభ్య సభ్యులు టి.జి. వెంకటేష్ పేర్కొన్నారు. ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ఏ సమయంలోనైనా ఏ సమస్య వచ్చిన వారికి అండగా ఉండి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. శ్రీశైలంలో నిర్మించిన ఆర్యవైశ్య దివ్య సేవాధామం టి.జి.లక్ష్మీ వెంకటేష్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ రాజ్యసభ్య సభ్యులు టి.జి.వెంకటేష్ పుణ్య దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై నిర్వహించిన యజ్ఞ, హోమ కార్యక్రమాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ శ్రీశైల మల్లిఖార్జున దైవదివ్య సన్నిధిలో ఆర్యవైశ్యులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఆర్యవైశ్య దివ్య సేవాధామం నిర్మించడం ఎంతో శుభసూచికమని, ఆర్యవైశ్యుల సేవాధృక్పదకీర్తిని మరోసారిచాటి చూపారనిఆయన తెలిపారు. సమాజ సేవనే పరమావాధిగా ఆర్యవైశ్యులు ముందుంటారని, సమాజ సేవతో రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతమైనప్పుడే అన్ని రంగాల్లో రాణించగలమని ఆయన తెలిపారు. సమాజంలో ఎక్కడైన దైవ కార్యక్రమాలు, సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుండి కార్యక్రమాలను నిర్వహించి తమ వంతు సేవాభావాన్ని ప్రదర్శించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు.ఆర్యవైశ్యులు సామాజిక సేవతో రాజకీయంగా అభివృద్ధి చెంది ఉన్నత పదవులను అవరోధించేందుకు కలిసి కట్టుగా ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సత్రం అధ్యక్షులు మిడిదిడ్డి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి బలుస శ్రీరాములు, డైరెక్టర్లు మాజీ పార్లమెంట్ రాజ్యసభ్య సభ్యులు టి.జి.వెంకటేష్ లక్ష్మి పుణ్య దంపతులను గజమాలతో సన్మానించి శాలువాలతో సత్కరించి మెమెంటోలను బహుకరించి పట్టువస్త్రాలను సమర్పించారు.శ్రీశైల మల్లిఖార్జునలోఆర్యవైశ్యులకు సేవలందించేందుకు నిర్మించిన ఆర్యవైశ్య దివ్య సేవాధామంలో పాలు పంచుకొని ముందుండి నడిపించిన మాజీ పార్లమెంట్ రాజ్యసభ్య సభ్యులు టి.జి.వెంకటేష్ లక్ష్మి గార్లకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య బంధు మిత్రులు తదితరులు ఉన్నారు.



హోజ్ఞ హోమ కార్యక్రమంలో
మాజీ పార్లమెంట్ రాజ్యసభ్య సభ్యులు టి.జి.వెంకటేష్ లక్ష్మి దంపతులు



మాజీ పార్లమెంట్ రాజ్యసభ్య సభ్యులు టి.జి.వెంకటేష్ లక్ష్మి దంపతులను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం



ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ పార్లమెంట్ రాజ్యసభ్య సభ్యులు టి.జి.వెంకటేష్

## చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్సీ



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, జూన్ 01 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన చెన్నయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని జీవన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించారు. బాధితుడికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మొక్తాల శేఖర్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే

**ఇటిక్యాల,జూన్ 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో జమ్ములమ్మ, పరశురాముల విగ్రహ ప్రతిష్ట సోమవారం నిర్వహించగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గురువారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తాలో నూతన కిరాణా షాపును అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హాజరై ప్రారంభించారు. బీచుపల్లి, శనగపల్లి తదితర గ్రామాలలో వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మనందరెడ్డి, వెంకటేష్, మాజీ ఎంపిటిసి చిన్నిబాబు, నిక్కలపల్లి రుక్మానందరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## మల్లయోధులకు న్యాయం చేయాలి


- మహబూబ్‌నగర్‌లో ప్రజా సంఘాల ధర్నా



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాలు

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త :** మల్లయోధులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మిక, మేధావి సంఘం ఆధ్వర్యంలో మహిళా మల్లయోధులపై లైంగిక దాడికి పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.రెజ్లర్ల అధ్యక్ష, కార్యదర్శుల బాధ్యతల నుంచి,ఎంపీ పదవి నుంచి తొలగించాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు, పాలమూరు అధ్యయన వేదిక, సీఐటీయూ, ఏఐటీయూసీ, టీపీఎస్‌కే, టీఎఫ్‌టీయూ,తెలంగాణ సాహితీ, ఐద్వా, చైతన్య మహిళా సంఘం, పాలమూరు లేబర్ సంఘం, బీఎస్పీ తదితర సంఘాలు భారీ ఎత్తున నిరసన తెలుపుతూ తెలంగాణ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ స్థాయిలో క్రీడీ పథకాలు సాధించి దేశానికే వన్నె తెచ్చిన మహిళా రెజ్లరకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మద్దిగట్లలో నూతన వధువరులను ఆశీర్వదించిన ఎంపీపీ మేఘారెడ్డి



**పెద్దమందడి, జూన్1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన జెనిగ తిరుపతయ్య యాదవ్ కుమారుడు కానిస్టేబుల్ పరమేష్ యాదవ్ వివాహ వేడుకలకు గురు వారం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మేఘారెడ్డికి ఘనంగా స్వాగతం పలికి, ఆయనతో గ్రూప్ ఫోటో దిగారు. ఎంపీపీ మేఘారెడ్డి వెంట మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఐ.సత్యా రెడ్డి, వనపర్తి మునిసిపల్ కౌన్సిలర్ బ్రహ్మం, మనిగిల్ల తిరుపతిరెడ్డి, అల్వాల చంద్రశేఖ ర్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఏదుట్ల విష్ణువర్ధన్, నందిపేట తిరుపతయ్య యాదవ్, మద్దిగట్ల గ్రామ సీనియర్ నాయకులు టీఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మిగులు భూమిని సర్వే చేయాలి

**మద్దూరు,జూన్ 01 ప్రభాతవార్త :** మద్దూరు మండల కేంద్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటిసి సిపిరి వెంకటయ్య కోరారు. మండల ప్రజలకు మిని స్టేడియం, డబుల్ బెడ్‌రూం ఇల్లు అవసరాల గురించి మద్దూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 292లో గల ప్రభుత్వ మిగులు భూమిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆయన తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూమిని వెంటనే గుర్తించాలని కోరారు.

# పారిశ్రామిక వేత్తలను సన్మానించాలి

- పారిశ్రామిక ప్రగతిని విజయవంతం చేయాలి : మహబూబ్‌నగరన్ కలెక్టర్ జి రవినాయక్

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 6న నిర్వహించనున్న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. పోలెపల్లి సెజ్‌తోపాటు ఐటీ కారిడార్‌లల్లో కార్యక్రమాలు నిర్వహించాలని పరిశ్రమల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయాలని అంతేకాక దళితబంధు లబ్ధిదారులు ఇతర పరిశ్రమల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను పిలిపించాలని చెప్పారు. అన్ని టీఎస్ఐఐసీ పార్కులను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, చిన్న,సూక్ష్మ, మధ్యతరహా, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను విజయవంతంగా పరిశ్రమ నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారికి సన్మానం చేయాలని చెప్పారు. పారిశ్రామిక రంగ ప్రగతి ఉత్సవం నిర్వహణ విషయమై గురువారం ఆయన తన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఐటీ కారిడార్‌లో సైతం కార్యక్రమాలు నిర్వహించాలని మీ సేవ, ఆధార్ కేంద్రాలు తదితర ఐటీ సెక్టార్ ద్వారా ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలను సైతం సన్మానించాలన్నారు. జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ బాబురావు, చేనేత ఏడీ బాబు, మైన్స్ ఏడీ విజయ్ కుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యాదయ్య, ఈడీఎం చంద్రశేఖర్, కాలుష్య నియంత్రణ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సాయిదివ్య, డీసీఎస్‌వో బాలరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ రవినాయక్

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన జడ్పీటిసి

**మల్దకల్,జూన్ 01 ప్రభాతవార్త:** మేకలసోంపల్లి గ్రామంలో గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యాక్రమానికి ముఖ్య అతిథి మల్దకల్ మండల జడ్పీటిసి వై. ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి లక్ష్మిదేవమ్మ హాజరై కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి వై. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో రెండవ విడతలో భాగంగా కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేయడమైనదన్నారు. ఒకానొక సమయంలో పేద ప్రజలు కంటి సమస్య ఉన్న సమయంలో దూరపు ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసాలకోర్చి కంటి పరీక్షల నిమిత్తం ఆర్థికభారం పడేదని ఇవన్ని దృష్టిలో ఉంచుకుని పేద ప్రజలకు ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతో గ్రామాల్లోనే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేయడం గ్రామ ప్రజలు కూడా ఈ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మిదేవమ్మ, బిఆర్ఎస్ నాయకులు రామేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి,వెంకటన్న, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ జయమ్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# రెండవ విడత గొర్రెల పంపిణీని త్వరగా చేయండి

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన అలంపూర్ ఎమ్మెల్యే



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహాం

**ఇటిక్యాల,జూన్ 01 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సబ్సిడిపై రెండవ విడత గొర్రెల పంపిణీ అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న మాదాసి కురువ సంఘం లబ్దిదారులకు గొర్రెల పంపిణీ చేపట్టాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మాదాసి కురువ సంఘం నాయకులతో కలిసి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం విన్నవించారు. అలంపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాలలో ఉన్న మాదాసి కురువ సంఘం లబ్దిదారులకు 16 వేల యూనిట్లు మంజూరు అయినట్లు అలాగే జిల్లా వ్యాప్తంగా 32 వేల యూనిట్లు మంజూరు కాగా వారం రోజుల్లోగా లబ్దిదారులకు రెండోవిడత గొర్రెల పంపిణీ పూర్తి చేసేల చూడాలని మంత్రి జిల్లా కలెక్టర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారం రోజుల్లోగా డిడిలు కట్టిన లబ్దిదారులకు గొర్రెల పంపిణీ చేపట్టేలా చూడాలని కలెక్టర్‌ను మంత్రి శ్రీనివాస్ యాదవ్ సూచించారు. సంబంధిత లబ్దిదారులు వెంటనే డిడిలు కట్టుకునేలా చూసుకోవాలని ఎమ్మెల్యే అబ్రహం కోరారు.ఈ సందర్భంగా మాదాసి కురువ సంఘం నాయకులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ సంకాపురంరాముడు, మానోపాడు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అలంపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాల నుండి మాదాసి కురువ సంఘం ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందు మూలముగా తెలియచేస్తూ మరియు ప్రకటించునది ఏమనగా మా క్లయింట్ నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం, పొల్కంపల్లి గ్రామం వద్ద ఉన్న 156/ఆ/2 సర్వే నం.లోని ఎక 1-20 గుంటలు విస్తీర్ణం ఉన్న వ్యవసాయ భూమి కలిగిన ఆస్తి అంతా **శ్రీ జోగు కుషా కుమార్ తండ్రి శ్రీ జోగు రాములు** దగ్గర నుండి విలువైన విక్రయ ఆలోచనతో ఆ ఆస్తి కొనుగోలు చేసే ఉద్దేశం కలిగి ఉన్నారు. ఏ వ్యక్తి(లు) ఏ హక్కు, టైటిల్ లేదా ఆసక్తి దానికి సంబంధించి ఉన్నట్లయితే వారి అభ్యంతరాలను ఈ ప్రకటన తేదీ నుండి 5 రోజులలో తెలియపరచవలెను. అలా చేయని పక్షంలో కొనుగోలు లావాదేవీలు మా క్లయింట్ ఆప్షన్ ప్రకారం పూర్తి అవుతాయి. తర్వాత ఆ పై వచ్చిన అభ్యంతరాలు రద్దు అయినట్టుగా పరిగణింపబడతాయి.

**సం/- నీలిమ గుప్తా**
న్యాయవాది
ఫ్లాట్ నం.302, వంశీ టవర్స్,
3వ అంతస్తు, మహేష్ నగర్
కాలనీ, చిరాగ్ అలీ లేన్,
హైదరాబాద్-500 001.
సెల్ నెం: 9248077780
ఇ-మెయిల్: neelam.gupta303@gmail.com

**వార్త CLASSIFIEDS**

FOR SALE
★ PLOT FOR SALE: 175 SQ. YD. NORTH EAST CORNER PLOT IN JADCHERLA KVMPT
CALL - 9948124949
(Ro.No. 8304)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సోనియాగాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం : డీసీసీ అధ్యక్షుడు జీఎంఆర్

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** జూన్2 రాష్ట్ర అవతరణ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించాలని డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటాలకు అన్ని మండలాల్లో క్షీరాభిషేకం చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని టీపీసీసీ పిలుపుమేరకు విజ్ఞప్తి చేశారు. ఉదయం9గంటలలోపు జెండావిష్కరణచేయాలన్నారు. కార్యక్రమాల్లో ఆయామండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఎన్‌ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను విజయవంతం చేయండి

**వనపర్తి విద్యావిభాగం, జూన్1, ప్రభాతవార్త:** ఈనెల 3వ తేదీ నుండి 17వ తేదీ వరకు జయశంకర్ బడిబాట విజయవంతం చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాలల్లో చేర్పించడం, వారికి గుణాత్మక విద్యను అందించడం, ఐదు సంవత్సరాలు పైబడి ఉన్న పిల్లలను అంగన్వాడీల నుండి దగ్గర్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం, విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ఏర్పాటు చేయడం, ప్రాథమిక పాఠశాలలో ఉన్నప్రతి విద్యార్థిని ఉన్నత పాఠశాలలో చేర్పించడం ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించడం, ప్రైవేటు పాఠశాలల మాదిరిగా పోస్టర్లు బ్యానర్లు ముద్రించి వాటిని సమీప ప్రాంతాల్లో పొందుపరిచి వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామపెద్దలను విద్యా కమిటీలను ఉపయోగించుకోవాలని ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు చేసిన పాఠశాలకు సన్మాన కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించండి

**వనపర్తి విద్యా విభాగం, జూన్1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. పాఠశాలలను తరగతి గదులను శుభ్రపరిచి జాయతీ జెండా ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ అమరవీరుల త్యాగాలను మనం గుర్తు చేసుకోవడం ఎంతో అవసరం ఉందని ఆయన తెలిపారు.

## నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర, జూన్ 01 ప్రభాతవార్త:** దేవరకద్రకు శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వస్తున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. కార్యక్రమానికి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో హాజరు కావాలని బిఆర్ఎస్ నాయకులు ఎంపిపి రమాశ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాలరాజులు తెలిపారు.

## కలెక్టరేట్ సమీకృత భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 01 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. సింగారం గేటు సమీపాన 23 ఎకరాలలో నిర్మిస్తున్న నూతన నిర్మిస్తున్న కలెక్టరేట్ భవనాన్ని త్వరగా పనులను పూర్తి చేయాలని సంబంధత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలోఉంచుకుని కూలీలను పిలిచి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి అధికారులు, రాములు తదితరులు ఉన్నారు.

## నేడు జెండావిష్కరణను విజయవంతం చేయాలి

**ఉట్కూర్, జూన్ 01 ప్రభాతవార్త :** ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఉట్కూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని ప్రజా సంఘాల నాయకులు, అధికారులు అందరు పాల్గొని జెండా ఆవిష్కరణ విజయవంతం చేయాలని ఎంపిడిఓ కాలప్ప తెలిపారు.

## వివాహ వేడుకలలో మాజీ మంత్రి

**చిన్నంబావి, జూన్1, ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామానికి చెందిన పూజారి బాలస్వామి ఆహ్వానం మేరకు వారి కుమారుడు పూజారి జగన్ యాదవ్, లక్ష్మి వివాహ కార్యక్రమానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మిపల్లి గ్రామంలో మేకల వెంకటస్వామి ఆహ్వానం మేరకు వారి కుమారుడు అశోక్ యాదవ్, అక్షితల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదే గ్రామానికి చెందిన రమేష్‌యాదవ్, రేణుకఆహ్వానం మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జూపల్లితో పాటుగా వంగ రాజశేఖర్ గౌడ్, మాజీజడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, పెద్దదగడ సర్పంచ్ సురేందర్ సింగ్, రజిని, వెంకటేష్, ప్రస్తుతమాజీ ప్రజాప్రతినిధులు, జూపల్లి అనుచరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన అనిరుధ్‌రెడ్డి మాతృమూర్తి

**నవాబ్‌పేట, జూన్ 01 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండలంలో శుభకార్యానికి రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి తల్లి, రంగారెడ్డిగూడ సర్పంచ్ శశికళ హాజరయ్యారు. గురువారం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ద్యవని నరేష్ చెల్లెలి పెళ్లికి ఆమె హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమెతో పాటు కొల్లూరు ఎంపిటిసి తులసిరామ్ నాయక్, మండల ఉపాధ్యక్షులు హమీద్ మహేక్, జడ్చర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, యన్మన్‌గండ్ల గ్రామ అధ్యక్షులు కోస్గి రాజు, అసెంబ్లీ యూత్ సెక్రెటరీ బంక అంజన్‌యాదవ్, పుట్టి తిరుపతయ్య, బాగ్యరి రాజు పాల్గొన్నారు.

## పీయూ విద్యార్థి ఐఐటీ ముంబైకి ఎంపిక

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వ విద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కెమెస్ట్రీ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి విస్లావత్ ప్రేమ్ ఐఐటీ ముంబైకి ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఐటీ జామ్ పరీక్షల్లో అర్హత సాధించి ఐఐటీ ముంబైలో ఇంటగ్రేటెడ్ పీహెచ్‌డీకి సెలెక్ట్ అవడంఎంతో గర్వకారణమని విభాగాధిపతి డా. చంద్రకిరణ్ తెలియజేశారు. ఐఐటీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో సీటు సాధించినందుకు తల్లిదండ్రులతోపాటుకెమెస్ట్రీ విభాగంఅధ్యాపకులు డా. కే శ్రీధర్‌రెడ్డి, రామ్మోహన్, అయేషా హష్మి, రవికుమార్, సిద్ధరామయ్య, రామరాజు హర్షం వ్యక్తం చేశారు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

**మదనాపురం, జూన్1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సీడీపీ నిధులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడినడ సహకారంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అరుణ రమేష్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, కొత్తపల్లి ఉప సర్పంచ్ పద్మ భాస్కర్, వార్డు సభ్యులు రాజు, కురుమన్న, కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నెపల్లి మనోజ్ కుమార్, కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడుఅంజి (చిన్న)లక్ష్మికాంత్‌రెడ్డి, వెంకటన్న, సత్య నారాయణ రెడ్డి, హనుమంత్, అనిమోనిఆంజనేయులు, ఎత్తు మాసన్న, రాయుడు, మనో హర్, బలరాం, రాజు, మోష, మాసన్న గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌కు పర్యాటక సొబగులు

- పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దుతున్నాం..
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- ట్యాంక్ బండ్ సుందరీకరణ పనుల పరిశీలన
- పర్యాటక అభివృద్ధి పనులపై వీడియో ప్రజెంటేషన్



ట్యాంక్‌బండ్ పనులు పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ అంటేనే పర్యాటకానికి చిరునామాగా మారుస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పర్యాటక రంగంలో పాలమూరులో కొత్తపుంతలు తొక్కిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు, సస్పెన్షన్ బ్రిడ్జి, ఐలాండ్ సుందరీకరణ పనులకు సంబంధించి చిత్రీకరించిన వీడియోను మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ నరసింహతో కలిసి తిలకించారు. తెలంగాణలోనే అత్యంత అద్భుత పర్యాటక ప్రదేశంగా ఈ ప్రాంతాన్ని మారుస్తున్నామని తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై ఇప్పటికే ప్రాథమిక పనులు చేపట్టామని, ఇకపై సుందరీకరణ పనులు ప్రారంభిస్తామన్నారు. సస్పెన్షన్ బ్రిడ్జి కోసంఅవసరమైన పరికరాలను కొరియా నుంచి తెప్పిస్తు న్నామన్నారు. ట్యాంక్‌బండ్ చుట్టూ ఏర్పాటు చేసే రూఫ్‌పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఇక్కడ అవస రమయ్యే విద్యుత్‌ను అక్కడే ఉత్పత్తి అయ్యేలా చూస్తామన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే విమానం, రైల్ రెస్టారెంట్ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు. ఐలాండ్‌లో ఓపెన్ ఎయిర్ థియేటర్ హైలైట్‌గా నిలుస్తాయన్నారు.

**ట్యాంక్‌బండ్ పనులు పరిశీలన..**

మహబూబ్‌నగర్ ట్యాంక్‌బండ్ నెక్లెస్ రోడ్డు, ఐలాండ్ పనులను గురువారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సందర్శించారు. అల్మాస్ ఫంక్షన్ హాల్ నుంచి ట్యాంక్‌బండ్ చేరుకునే క్రమంలో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వర్షాలు ప్రారంభం కాకముందే వరదనీరు. డ్రైనేజీ పనులు పూర్తి చేసి స్థానికులకు చిన్న ఇబ్బంది కూడా లేకుండాచూడాలి మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను ఆదేశించారు. మంత్రి వెంట ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు కిషోర్ పాల్గొన్నారు.





# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు స్మృతి వనం అందంగా తీర్చిదిద్దాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, జూన్ 01 ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు స్మృతివనం అందంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం రాజీవ్ మార్గ్‌లోని స్మృతి వనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి దశాబ్ది ఉత్సవాలకు అమరులకు నివాళులర్పించేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. త్రాగునీరు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయం వెనుక గల పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ సందర్శించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం శుక్రవారం జరిగే కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్టాల్స్, త్రాగునీరు, వైద్య సదుపాయం ఇతర ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీఓ రాములు, డిపిఆర్ఓ చెన్నమ్మ, ఆర్‌అండ్‌బి ఈఈ ప్రగతి, మున్సిపల్ కమిషనర్ నర్సింలు, సిఐ చంద్రశేఖర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



స్మృతి వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొట్టండి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమి కొట్టండి అనే అంశంపై ఏర్పాటు చేసిన బ్రోచర్లను గురువారం ఐడివోసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఆర్డీవో నరసింహులు, కలెక్టరేట్ ఏవో రాజేందర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### పాలిటెక్నిక్ కళాశాలలో ఐ లవ్ వనపర్తి సింబల్‌ను ఏర్పాటు చేయాలి : వనపర్తి కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులకు ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఐ లవ్ వనపర్తి సింబల్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జూన్ 7వ తేదీన నిర్వహించనున్న సాగునీటి దినోత్సవం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రైతు వేదిక దినో త్సవం సందర్భంగా జూన్ 3వ తేదీన నిర్వహించనున్న రైతు వేదిక, నాగ వరం వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఏర్పాట్ల పట్ల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్ఈ, ఈఈ నీటిపా రుదల శాఖ ఏవో రాజేందర్ గౌడ్, జిల్లాఅధికారులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## ధ్వజస్థంభ, బొడ్రాళ్ల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**శ్రీరంగాపురం, జూన్1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబాలాపురం గ్రామంలో గురువారం నూతన శివాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్టాపన, అలాగే గ్రామంలో బొడ్రాళ్ల పున:ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... కంబాలాపురం గ్రామ, మండల ప్రజలు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో కలిసిమెలసి ఇలాగే ఉండాలని ఆ పరమ శివుడిని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌని బుచ్చారెడ్డి, పెబ్బేరు సింగిల్‌విండో అధ్యక్షుడు కోదండరాంరెడ్డి, గ్రామ సర్పంచ్‌మంజుల రాజవర్ధన్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బక్కయ్య, గ్రామ ప్రెసిడెంట్ పెంటయ్య, బిసిరెడ్డి, పులేందర్‌రెడ్డి, మల్లేష్, శివప్రసాద్, మేకల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రుక్మానందరెడ్డి నియామకం

**ఇటిక్యాల, జూన్ 01 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండల పరిధిలోని శనగపల్లి గ్రామానికి చెందిన రుక్మానందరెడ్డిని నియమిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా నియామక పత్రాన్ని వారి చేతుల మీదుగా కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రుక్మానందరెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేసిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ మిగులు భూమిని సర్వే చేయాలి: ఎంపిటిసి

**మద్దూరు, జూన్ 01 ప్రభాతవార్త:** మద్దూరు మండల కేంద్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటిసి సిపిరి వెంకటయ్య కోరారు. మండల ప్రజలకు మిని స్టేడియం, డబుల్ బెడ్‌రూం ఇల్లు అవసరాల గురించి మద్దూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 292లో గల ప్రభుత్వ మిగులు భూమిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆయన తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూమిని వెంటనే గుర్తించాలని కోరారు.

## విగ్రహ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే



జింకలపల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను సన్మానించిన గ్రామ పెద్దలు

**ఇటిక్యాల, జూన్ 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో జమ్ములమ్మ, పరశురాముల విగ్రహ ప్రతిష్ట సోమవారం నిర్వహించగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ గురువారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామపెద్దలు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తాలో నూతన కిరాణా షాపును అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హాజరై ప్రారంభించారు. బీచుపల్లి, శనగపల్లి తదితర గ్రామాలలో వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మనందరెడ్డి, వెంకటేష్, మాజీ ఎంపిటిసి చిన్నిబాబు, నిక్కలపల్లి రుక్మానందరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని

## తొలి దశ, మలి దశ ఉద్యమకారులకు సన్మానం

- హాజరు కానున్న ఎంపీపీ మేఘారెడ్డి
- తెలంగాణ ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్



**వనపర్తి ప్రతినిధి, జూన్1, ప్రభాతవార్త:** తెలంగాణ సాధనలో భాగంగా తొలి, మలి దశ ఉద్య మంలో చురుకైన పాత్ర పోషించి ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మం గారి వీధిలో గల వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు లక్కాకుల సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ నాయకులు పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉద్య మకారులను సన్మానిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి తెలంగాణ అభిమానులు, ఉద్యమకారులు, నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్ జన్మదిన వేడుకలు



**గద్వాల ప్రతినిధి, జూన్ 01 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలో ఆర్. కిశోర్ యువ సైన్యం ఆధ్వ ర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, కిశోర్ యువసైన్యం సభ్యులు తదితరులు పాల్గొని కిశోర్‌కి శాలువా, బొకే, పూలమాలలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిశోర్ జన్మదినం సందర్భంగా హరితహారంను గుర్తుచేస్తూ జన్మదినానికి గుర్తుగా కిశోర్ యువసైన్యంతో కలిసి పెద్ద ఎతుతన మొక్కలు నాటారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, కిశోర్ యువసైన్యం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.